క్లుప్తంగా

స్వీపర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లబెల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో స్వీపర్ పోస్టు కోసం అర్హత గల వారు గురువారం నుంచి 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ బుధవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే మండలానికి చెందిన వారై 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలలోపు ఉండి 7వ తరగతి చదివి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్నీ రకాల పత్రాలతో పాఠశాలలో దరఖాస్తులు అందించాలని ఆయన పేర్కొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత

వర్ధన్నపేట : ప్రయాణంలో ఓ వ్యక్తి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా ఆ ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా బుధవారం స్థానిక పోలీసులు పోయిన ఫోన్‌ను పట్టుకుని బాధితుడికి అందజేశారు. నల్లబెల్లికి చెందిన బిర్రు దయాకర్ తన ఒప్పో ఫోన్ గత నెలలో పోగొట్టుకున్నాడు. ఆయన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఫోన్‌ను కనుగొని స్వాధీనం చేసుకుని బాధితుడికి బుధవారం అందజేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఖానాపురం: రుణమాఫీ అమలు చేయడంతో మండలంలోని ధర్మారావుపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఇచ్చిన హామీని అమలు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నాయకులు మల్లికార్జున్, సుదన్, విజాకర్‌రావు, రవీందర్, జలేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ' లోకి మార్చాలి



చెన్నారావుపేట : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు హంస విజయ రామరాజు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, మత్స్యసహకార సంఘం చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, చింతకాయల నరేందర్, హంస నరేష్, ముత్యం రాజు, లక్క కుమారస్వామి, హంస సాంబయ్యలు ఉన్నారు.

వేతనాలు చెల్లించాలి



నల్లబెల్లి : ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు భూమ అశోక్, బాలకొమురు, శివరాత్రి కుమారస్వామి, మొగిలి, మహేందర్, మొగిలి పాల్గొన్నారు.

సేవలు మరిచిపోలేము



వర్ధన్నపేట : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఆ పదవిలో ఉండి చేసిన సేవలు మరిచి పోకుండా ఉండే విధంగా హెచ్‌ఎం సదానందం అందించారని ఎంఈఓ రంగయ్య అన్నారు. వర్ధన్నపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న సదానందం దంపతులను పూలమాలలు, శాలువాలతో పలువురు ఘనంగా సన్మానించారు.

రాయపర్తి: ప్రతీ ఉద్యోగి సేవ చేస్తేనే తగిన గుర్తింపు వస్తుందని రాయపర్తి పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి పేర్కొన్నా రు. బుధవారం కొలన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన లక్ష్మీనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు.

చెన్నారావుపేట: అంగన్‌వాడీ టీచర్‌గా లక్ష్మీబాయి అందించిన సేవలు మరువలేనివని నర్సంపేట ఐసీడీఎస్ ఏసీడీపీఓ విద్య అన్నారు.

ఇంటికో ఇన్నోవేటర్ ఎదగాలి

దుగ్గొండి/చెన్నారావుపేట/సంగెం: నూతన ఆవిష్కరణలను సృష్టించడానికి ప్రతి ఇంటికి ఓ ఇన్నోవేటర్ ఎదగాలని దుగ్గొండి, చెన్నారావుపేట, సంగెం ఎంపీడీఓలు లెక్కల అరుంధతి, శ్రీవాణి, రవీందర్, టీఎస్ ఐసీ జిల్లా కోఆర్డి నేటర్‌సందీప్‌కుమార్, సంగెం మండల ప్రత్యే కాధికారి, డీఎల్‌పీఓ వేదవతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఇంటింటికి ఇన్నోవేటర్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు చేయాలనుకున్న వారు 3 నిమిషాల నిడివితో ఉండే వీడియో తీసి 91006 78543 నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి పౌరుడు ఒక్కో ఇన్నోవేటర్ కావాలని, చేస్తున్న పనిని సౌకర్యవంతంగా చేసుకునేందుకు సరికొత్త ఆలోచనలను ఆగస్టు 3లోగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉత్తమ ఆవిష్కరణలకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎంపికచేసి ఆగస్టు 15న కలెక్టర్ కార్యాలయాల్లో ప్రదర్శించే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓలు శ్రీధర్‌గౌడ్, శ్రీధర్‌రాజు, కొమురయ్య, ఏపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ అరుంధతి



సంగెం : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారి వేదవతి



చెన్నారావుపేటలో..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పర్వతగిరి: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి పడిపోయిన వ్యక్తిని ఎలా రక్షించాలో సీపీఆర్ చేసి చూపించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేసి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య, మంచినీటి సమస్యలను వెంటనే అరికట్టాలని, వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలను వ్యాధుల బారి నుంచి రక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి

రహదారిపై నీరు తొలగింపు



సాక్షి స్పందన

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి–పొనకల్ ప్రధాన రహదారిపై నిలిచిన నీటిని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. 'బురదమయం–అధికారుల నిర్లక్ష్యం' శీర్షికన బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌గౌడ్ స్థానిక పారిశుద్ధ్య కార్మికులచే రహదారిపై ఇరువైపులా కందకాలు తీయించి నీటిని బయటికి పంపించారు. దీంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్, పారిశుద్ధ్య కార్మికులు శ్రీరా మోజు భిక్షపతి, రాజేందర్, బచ్చయ్య, సదయ్య, రాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

అధికారుల తీరుతో రైతుల ఆగ్రహం

వర్ధన్నపేట: రుణమాఫీ జాబితాలో పేర్లు లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు వారు కార్యాలయానికి వెళితే ఏఓ, ఏఈఓ లేరు. 11 గంటల వరకు వేచి చూసినా ఎవరూ రాలేదు. సందేహాలను నివృత్తి చేసుకోవడానికి వస్తే అధికారులు లేకపోవడం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని వారు డిమాండ్ చేశారు.



వ్యవసాయ కార్యాలయంలో అధికారుల కోసం వేచి చూస్తున్న రైతులు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి



ఖానాపురం : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో ఎంపీడీఓ భారతి, ఎంపీఓ అంబటి సునీల్, ఏఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

గీసుకొండ : మండలంలో ఇటీవల మృతి చెందిన కర్నాటి నాగిరెడ్డి(రాంనగర్), చిన్నపెల్లి మల్లమ్మ (ఊకల్), నమిండ్ల స్నేహలత(మచ్చాపూర్) కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ నేత, సామాజిక సేవకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు పంపించిన ఆర్థికసహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో అల్లం మర్రెడ్డి, వీరగోని రాజ్‌కుమార్, మల్లారెడ్డి, మాదాసి రాంబాబు, శ్రీకాంత్, రవీందర్, నాగరాజు, రమేశ్ ఉన్నారు.

రాయపర్తి: మండలంలోని మైలారంలో ఇటీవల మృతిచెందిన గంట వెంకన్న కుటుంబ సభ్యులను గ్రామస్తుడు చిర్ర వేణు బుధవారం పరామర్శించాడు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం 25కేజీల బియ్యం, 5కేజీల ఆయిల్‌ను అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, దురిశెట్టి రాజు, పరుపాటి యాకూబ్‌రెడ్డి, చిర్ర వినయ్, శ్రీకాంత్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, సాయి, సందీప్, దినేష్ ఉన్నారు.



గీసుకొండ : మచ్చాపూర్‌లో ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణీ



నెక్కొండ: ప్రతీ ఒక్కరు దాన గుణం కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయుడు రంగారావు అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జ్‌లు రాజరాజేశ్వరి స్టోన్ క్రషర్ మిల్లు యాజమాని బుచ్చిరెడ్డి అందించగా బుధవారం హెచ్‌ఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 మంది విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జ్‌లతో పాటు పాఠశాలకు బీరువా కూడా అందించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. క్రషర్ మిల్లు ప్రతినిధి మధుకర్ పాల్గొన్నారు.

ఇళ్లు కూలిన కుటుంబాలను ఆదుకోవాలి



వర్షానికి కూలిపోయిన కొమురయ్య ఇల్లు

పర్వతగిరి : వరంగల్ జిల్లావ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలిపోయిన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి రూ.10వేల ఆర్థిక సాయం, 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన బైరి చిన్నకొమురయ్య ఇల్లు వర్షాలకు కూలిపోగా బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వర్షాలకు గ్రామాల్లో ఇళ్లు కూలిపోయిన కుటుంబాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కోరారు. ఇళ్లు కూలిపోయిన బాధితులతో కలెక్టర్‌ను కలుస్తామని చెప్పారు. ఆయన వెంట గ్రామస్తులు పాయిలి సత్తయ్య, మందాపురం మల్లయ్య, రంగు సమ్మయ్య, ఊరుగొండ మల్లేష్, వల్లందాస్ యాకయ్య, చిన్న ఐలయ్య, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

గీసుకొండ : మండలంలోని మంగలితండాకు చెందిన నునావత్ సురేశ్ (25) మతిస్థిమితం లేక గతంలో పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. జూన్ 27న ఉదయం కూల్‌డ్రింక్‌లో ఎలుకల నివారణ మందును కలుపుకుని తాగాడు. బంధువులు అతడిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం సా యంత్రం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బుధవారం సురేశ్ తండ్రి నునావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ బాబూలాల్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆటోకార్మికులను ఆదుకోవాలి



దుగ్గొండి: ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తీసుకురావడం వలన లక్షలాది మంది ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, కార్మికులను ఆదుకొని ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 1000 కోట్ల నిధి కేటాయించాలని టీఏడీయూ నాయుడు మోడెం విద్యాసాగర్ డిమాండ్ చేశారు. గురువారం జరగనున్న ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ముద్రించిన పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు బుధవారం మండలంలోని గిర్నిబావిలో ఆవిష్కరించారు రామకృష్ణ, అశోక్, దేవేందర్, దయాకర్, భాస్కర్, రాజు, షాబీర్, రాందన్, వివిధ గ్రామాల అడ్డాల ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు సన్మానం

రాయపర్తి: మండలంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన సత్యవతికి బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మొరిపిరాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో వర్ధన్నపేట సీడీపీఓ డెబోరా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యవతి దంపతులను శాలువాలతో సత్కరించారు.సూపర్‌వైజర్లు, విజయలక్ష్మి, మాధవీలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్ అందుకున్న ప్రభాకర్



నర్సంపేట: పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్ (బెకానే ఆఫ్ ఎంపవర్మెంట్ అవార్డు–2024) అందుకున్నారు. ఈ మేరకు ఎఫ్ ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ మానవ, బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హన్మకొండ అసుంతభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్‌కు వరంగల్ అడిషనల్ డీసీపీ ఎస్.రవికుమార్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ బాలల నిరంతర సేవలకు, బాలల సమగ్ర రక్షణకు తనవంతు నిరంతర కృషి చేస్తానని తెలిపారు.ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్టు ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ, వరంగల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ వసుధ, హన్మకొండ చైర్మన్ అనిల్‌చందర్‌రావు, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ కోఆర్డినేటర్ వేణుగోపాల్,ఉమ్మడి జిల్లాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆస్పత్రిని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

పర్వతగిరి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి వైద్యులు సకాలంలో సేవలందించాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.



ఆస్పత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

● ఏడీఏ నగేశ్

నల్లబెల్లి: ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ నగేశ్ హెచ్చరించారు. మండలంలోని నల్లబెల్లితో పాటు కన్నారావుపేటలో ఫర్టిలైజర్ షాపులను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఆయా షాపుల్లోని స్టాక్, సేల్స్ రికార్డులను పరిశీలించారు. విక్రయ బిల్లులు, ఇన్వాయిస్, పీసీలను పరిశీలించారు. విత్తన ప్యాకెట్లపై ఉన్న బ్యాచ్, లాట్ నంబర్లు రైతులు కొనుగోలు చేసిన బిల్లులు, ఇన్వాయిస్‌పై ఉన్న నంబర్లతో సరిపోల్చి చూశారు. కన్నారావుపేటలో మాధవి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ షాపు యజమాని విక్రయించిన బయో కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను గతంలో టెస్టుకు పంపించగా జెర్మినేషన్ తక్కుగా వచ్చిందని తెలిపారు. కంపెనీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మరోసారి టెస్టుకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. రెండోసారి టెస్టింగ్‌లో జెర్మినేషన్ తక్కువగా ఉన్నట్లు ఫలితాలు వస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఏఓ పరమేశ్వర్ ఉన్నారు.



షాపులో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏడీఏ నగేశ్

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న సీఐ రాజగోపాల్

దుగ్గొండి: విద్యార్థులకు చెడు వ్యసనాలకు, స్నేహాలకు దూరంగా ఉండి ఉత్తమ క్రమశిక్షణతో ఉంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీఐ బుర్రా రాజగోపాల్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో న్యూవిజన్ హైస్కూల్‌లో సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల వినియోగం నిర్మూలన కార్యక్రమంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పిల్లలు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్య సాధన కోసం నిరంతర సాధన చేస్తే విజయతీరాలకు చేరుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ పోరెడ్డి నర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి, రాజు, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

ఐదేళ్ల నిధుల వివరాలు ఇవ్వాలి

నర్సంపేట : మునిసిపల్ కౌన్సిలర్లకు వచ్చిన ఐదు సంవత్సరాల నిధుల వివరాలను ఇవ్వాలని నర్సంపేట మునిసిపల్ బీఆర్‌ఎస్, బీజేపీ కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు ఆర్‌టీఐ చట్టం కింద వివరాలు తెలపాలని మునిసిపల్ శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ 2020 జనవరి 27 నుంచి 2024 వరకు వార్డుల్లో మునిసిపల్ ఆధ్వర్యంలో ఎన్ని పనులు చేశారు, నిధుల నుంచి ఎంత ఖర్చు చేశారు, ఎంత మందికి చెక్కులు ఇచ్చారనే పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో కౌన్సిలర్లు దేవోజు తిరుమల సదానందం, జుర్రు రాజు, లూనావత్ కవిత వీరన్న, శీలం రాంబాబు, రామసహాయం శ్రీదేవిసుధాకర్, గందె రజితచంద్రమౌళి, గంప సునీతరఘునాథ్, రుద్ర మల్లీశ్వరిఓంప్రకాశ్, బోడ గోలియా, బాణాల ఇందిరరాంబాబు, పాల్గొన్నారు.



శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

నవీన్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు పెట్టాలి

చెన్నారావుపేట: పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించిన నవీన్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పనికర గ్రామశివారులోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెల ప్రదేశంలో ఆయన మాట్లాడారు. భూ కబ్జాదారులు నవీన్‌రెడ్డి తన అనుచరులతో కలిసి డోజర్లతో గుడిసెలను తొలగించాడని అన్నారు. 2006 నుంచి సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామన్నారు. దొంగ పట్టా పాస్‌పుస్తకాలు చేసుకొని రియల్ ఎస్టేట్ పేరుతో భూమిని కబ్జా చేయాలని చూస్తున్నాడని అన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బాషిమియా, ప్రసాద్, అక్కపెల్లి రమేశ్, లక్ష్మణ్, కందిక చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రవి

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



నర్సంపేట రూరల్ : ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



ఖానాపురం : ఎంపీఓను సన్మానిస్తున్న కారోబార్లు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ మోహన్‌దాస్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ప్రజాసంఘాల నాయకులు బుధవారం ఆయనను జిల్లా ఆస్పత్రిలోని ప్రిన్సిపాల్ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. దళితరత్న, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు షేక్ జావీద్, ఛాయా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డేవిడ్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధు, రాజ్‌కుమార్, వినోద్ పాల్గొన్నారు.

ఎంపీఓకు..

ఖానాపురం : మండల పరిషత్ అధికారిగా అంబటి సునీల్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కారోబార్లు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఓ సునీల్ మాట్లాడుతూ విధుల పట్ల కారోబార్లు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కారోబార్లు యాకయ్య, కుమారస్వామి, సురేశ్, మేడిద అనిల్, శంకర్, రాజు, రవి ఉన్నారు.

నల్లాల బావిలో చెత్త తొలగింపు

చెన్నారావుపేట: మండలంలోని జల్లీ గ్రామంలోని వాటర్ ప్లాంట్ ప్రక్కన నల్లాల బావిలోని చెత్తను గ్రామానికి చెందిన యూత్ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు, ఆకుల మహేశ్, నాయిని విక్కి, బాస రోహిత్‌లు బుధవారం తొలగించారు. అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో బావిలో ఉన్న త్త చెదారాన్ని బకెట్ సాయంతో తొలగించామని యూత్ సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు యూత్ సభ్యులను అభినందించారు.



బావిలోని చెత్తను తొలగిస్తున్న యూత్ సభ్యులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట)
ఎం. మురారి (S.R) : 9502950309 (నర్సంపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944